# సంస్కారం

-డా.కొఠారి వాణీ చలపతిరావు

మునిపల్లె పొలిమేరలు దాటి ఓ పెద్ద పడవంత ఎర్రరంగు కారు దుమ్ము రేపుకుంటూ గ్రామంలోకి వచ్చింది. మహిళలంతా పిల్లలతో కలసి మట్టి గోడలమీద నుంచి ఆశ్చర్యంగా చూస్తుంటే కుర్రకారంతా చినిగిన లాగులతో, చింపిరి జుత్తుతో, జారిపోతున్న నిక్కర్లను పైకి లాక్కుంటూ కారు వెంటబడి ఉరుకుతున్నారు కేకలు పెడుతూ.

పంచెకట్టు రైతులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటూ తమ ఊళ్లోకి వచ్చిన కొత్త వ్యక్తి ఎవరా అన్నట్లు ప్రశ్నార్థకంగా చూస్తున్నారు. కారు ఓ పెంకుటింటి ముందు ఆగింది.

నల్లటి సూటుతో పొడుగ్గా, పొట్టిగా ఉన్న ఓ అందమైన యువకుడు ఠీవిగా దిగాడు. అతను లోపలికి వస్తున్నప్పుడు ఏవో భావాల తాలూకు నీలి నీడలు అతని ముఖంలో దోబూచులాడుతున్నాయి. అతని అడుగులు తడబడుతున్నాయి. గుండె వేగంగా కొట్టుకోవడం మొదలుపెట్టింది.

ఎండాకాలం కావడంతో ఇంటిముందు తాటాకు పందిరి వేసి ఉంది. అది దాటి సింహ ద్వారం ముందు నిల్చుని తలుపుతట్టాడు సూర్య నారాయణ.

ఎవరు తలుపు తీస్తారు? గౌరి వచ్చి తలుపు తీస్తే తనను చూడగానే షాక్ అవుతుందా? నన్ను గుర్తు పట్టడానికే కొన్ని నిముషాలు పట్టవచ్చు. బక్కగా, పొడుగ్గా ఉండి, చేతిలో బెత్తంతో పిల్లలకు పాఠాలు చెప్పిన ఆ సూర్యం మాస్టారు ఎక్కడ? ఒడ్డూ పొడవు, సూటుబూటుతో, అందమైన మీసకట్టుతో డాబూ దర్పం ఉట్టిపడే ముఖంతో ఉన్న ఈ ఐఏఎస్ సూర్యనారాయణ ఎక్కడ?

ఒకవేళ గౌరి వాళ్ల నాన్న రామచంద్రయ్యగారో అమ్మ అన్నపూర్ణగారో వచ్చి తలుపు తీస్తే తనను గుర్తు పట్టగానే పులిలా తన మీద గాండ్రిస్తూ నోటికొచ్చినట్లు తిట్టేస్తారేమో? నలుగురినీ పిలిచి కొట్టిస్తారేమో కూడా. ఏం జరిగినా ఎవరు ఎన్ని మాటలన్నా భరించడానికే కావాలనే తను ఒంటరిగా వచ్చాడు. చేసిన తప్పుకు శిక్ష పడాల్సిందే తనకు.

ఐదేళ్లు అనుభవించిన జైలుశిక్ష కన్నా పెద్ద శిక్ష ఏదైనా ఉంటే అది అనుభవించడానికి సిద్ధంగా ఉన్నాడు తను' అనుకున్నాడు సూర్యం అని పిలువబడే సూర్యనారాయణ. తలుపులు తెరుచుకున్నాయి.

ఎవరో నడి వయసు కొత్త వ్యక్తి వచ్చి తలుపు తెరిచాడు.

"మీరు?" అని అడిగాడు ప్రశ్నార్థకంగా.

తనెవరో చెప్పకుండానే "ఈ ఇంట్లో రామచంద్రయ్యగారు ఉండాలి?" అని ప్రశ్నించాడు సూర్యం.

"వారి దగ్గర ఈ ఇల్లు మేము కొన్నాము. వారు ఇప్పుడు ఊరి బయట తోటలో పూరిపాక వేసుకుని అక్కడ ఉంటున్నారు" అన్నాడు ఆ వ్యక్తి.

అంతే... చటుక్కున వెనక్కు తిరిగి పెద్ద పెద్ద అడుగులతో బయటకి వచ్చి కారు డ్రైవింగ్ సీటులో కూర్చుని వేగంగా ముందుకు నడిపించాడు సూర్యం.

ఇంత విశాలమైన పెంకుటిల్లు అమ్ముకుని పూరిపాకలో ఉండాల్సిన అగత్యం రామచంద్రయ్యగారికి ఎందుకు వచ్చింది? కారణం పరోక్షంగా తనేనా?

తను ఆ కుటుంబానికి చేసిన అన్యాయానికి, వాళ్లు ఆర్థికంగా చితికిపోవడానికి సంబంధం ఏమిటి? అన్న ఆలోచనలు సూర్యం మెదడును తొలచి వేయడం మొదలుపెట్టాయి.

'గౌరి ఇప్పుడు ఎలా ఉంటుంది?' అన్న ఆలోచన రాగానే ఒకప్పటి గౌరి రూపం సూర్యం కళ్ల ముందు మెదిలింది. దానితోపాటు తను ఆమెకు చేసిన అన్యాయం మనసులో చేదు జ్ఞాపకంలా మెదిలింది.


★★★

అప్పుడప్పుడే యవ్వనదశలో అడుగుపెట్టిన గౌరి పాదాలమీదికి జీరాడే పట్టు లంగాతో, పొడుగాటి జరీ జాకెట్టుతో, తలలో కనకాంబరాల మాలతో, బారెడు జడతో, గుండ్రటి అందమైన ముఖంతో, మాట్లాడుతున్నట్లు ఉండే కళ్లతో తన దగ్గరికి ట్యూషన్‌కి వచ్చేది.

ఆ అమ్మాయితో మరో నలుగురు అమ్మాయిలు వచ్చేవాళ్లు. కానీ తన దృష్టి అంతా గౌరి మీదే ఉండేది. ఎదకు పుస్తకాలు ఆనించుకుని ఉన్నంతసేపూ నున్నగా మెరిసే పచ్చటి యాపిల్ లాంటి ఆ అమ్మాయి బుగ్గల మీదా, పల్చగా, సుకుమారంగా, సపోటా తొనల్లా ఉండే ఆ పెదవులమీద ఉండే తన కళ్లు, ఆమె పుస్తకాలు తీసి బల్లమీద పెట్టగానే ఠక్కున ఆ ఎత్తయిన గుండెల మీదకు వెళ్లి వాలేవి.

క్లాసు ముగించుకుని గౌరి తన స్నేహితురాళ్లతో వెళ్లిపోయినా తన ఆలోచనలు ఆమెను వదిలిపెట్టేవి కావు. 'ఎంత బావుంటుంది గౌరి... ఆమె తొలి యవ్వన దశ, కొత్త అందాలతో, ఎంత చూడముచ్చటగా ఉంది' అన్న మధుర ఊహలే ఎప్పుడూ మనసును నిలకడ లేకుండా చేసేవి.

ఒక్కసారి గౌరిని ముట్టుకుంటే... తన రెండు చేతులతో చుట్టేసి దగ్గరకు తీసుకుని హత్తుకుంటే అన్న ఆలోచన తన శరీరాన్ని, మనసును ఒక్క



వూపు వూపినట్టు ఏదో తీవ్ర సంచలనం కలిగించేవి. తనలోని ఆ సంచలనమే, ఆ ఉద్రేకమే ఒక రోజు తనను వళ్లు తెలియని స్థితికి చేర్చింది. మనసులో ఏదో భూతం ప్రవేశించినట్లు తనేం చేస్తున్నాడో తనకే తెలియని స్థితికి చేర్చాయి.

ఓ రోజు ట్యూషన్‌కు వచ్చిన అమ్మాయిల్లో ముగ్గురు అమ్మాయిలకు ముందుగా పాఠాలు చెప్పి ఇంటికి పంపించివేసాడు తను. ఆ తరువాత గౌరికి పాఠాలు మొదలుపెట్టి కావాలనే ఆలస్యం చేసాడు. మొదటినుంచీ గౌరికి తనంటే గౌరవమే కాక భయం కూడా ఉండేది.

ఆ రోజు కావాలని తన వేలి కొసలతో ఆమె చేతిని తాకుతుంటే బెదిరిన లేడిలా చూసింది. 'శభాష్' అంటూ భుజంపై చేయివేసి చరచడం, గారాబం చేస్తున్నట్లు బుగ్గలు పిండడం చేస్తుంటే గౌరి మరింత బెదిరిపోయింది.

"ఇంక నేను ఇంటికి వెళ్తాను సార్" అంటూ లేచింది.

వెళ్లబోతున్న ఆమెను అమాంతం తన కౌగలిలోకి బంధించాడు.

"వదలండి సార్. నాకు భయంవేస్తోంది. నన్ను పోనివ్వండి. మా అమ్మ తిడుతుంది" అంటూ గింజుకోవడం మొదలుపెట్టింది.

"గౌరీ! నువ్వంటే నాకిష్టం. ఎవ్వరికీ చెప్పకు నువ్వు. నేనూ చెప్పను. నువ్వు ఎదురుగా ఉంటే నేను తట్టుకోలేకపోతున్నాను" అంటూ మరింత బలప్రయోగం చేస్తే గౌరి పులిపంజాకు చిక్కిన లేడిపిల్లలా గిలగిలలాడింది, గింజుకుంది, కేకలు పెట్టింది. చుట్టుపక్కల కొంతదూరం ఇళ్లేవీ లేకపోవడంతో ఆ అరుపులు ఎవరూ వినలేదు. బలమైన ఆ పట్టు నుంచి విడిపించుకోవడానికి విఫల యత్నం చేసింది. కానీ గెలుపు తనదే అయింది. షడ్రసోపేతమైన భోజనంతో భుక్తాయాసంతో శరీరపు ఆకలిని తనివితీరా తీర్చుకుని గౌరినుంచి విడిపోయాడు తను. గౌరి ఏడుస్తూ ఇంటికెళ్లింది,. అప్పుడు మత్తు వదిలి వాస్తవానికి వచ్చిన తరువాత జరగబోయే పరిణామాలను తల్చుకుని భయమేసింది .

ఇప్పుడు గౌరి ఇంటికెళ్లి ఈ విషయం చెబితే వాళ్ల అమ్మానాన్న తనమీద నిప్పులు చెరుగుతారు. అసలే పల్లెటూరు. వీళ్లకు అభిమానం వచ్చినా,ఆగ్రహం వచ్చినా తట్టుకోవడం చాలా కష్టం. వూరు వూరంతా వచ్చి మీద పడితే? అన్న ఆలోచన భయం కలిగించగానే పెట్టె సర్దుకుని స్టేషన్‌కు పరుగుతీసాడు. కనబడ్డ ట్రెన్ ఎక్కి పరుగులు పెట్టాడు. తను ఎంత దూరం వెళ్తేనేం...? పోలీసులు వెతికి పట్టుకున్నారు. గౌరి తల్లిదండ్రులు పెట్టిన కేసుతో తనను బోనులవో నిలబెట్టారు. కేసు నడుస్తున్నప్పుడు ఊరి జనమంతా తరలివచ్చి తనను శాపనార్థాలు

పెట్టరు. గౌరిని పెళ్లి చేసుకొమ్మని ఒకరిద్దరు అడిగితే 'నేను చేసుకోను' అని తను పొగరుగా సమాధానం ఇవ్వడంతో పోలీసులు దేహశుద్ధి చేసారు. తనకు పదేళ్ల జైలుశిక్ష విధించారు. జైలు జీవితం మాస్టార్ అయిన తనకు ఎన్నో పాఠాలు నేర్పించింది.

ఒంటరితనం, జీవితం నాశనం అయిందన్న బాధ, ఏం చేయాలో తెలియని అయోమయ స్థితి ఇవన్నీ ఆ నాలుగు గోడల మధ్యనే తనకో బోధి వృక్షం నిర్మించి ఇచ్చి జ్ఞానప్రబోధం చేసాయి. చేసిన తప్పుకు పశ్చాత్తాపడని క్షణంలేదు. వృధా అయిపోతున్న తన తెలివితేటలు, భవిష్యత్తుమీద ఆశలు, కన్నవారికి తనవల్ల వచ్చిన కళంకం తలచుకుని బాధపడని క్షణం లేదు.

అదే తనలో చచ్చిపోయాయనుకున్న ఆశలను తిరిగి బతికించాయి. ఏం చేయాలి? ఇక్కడి నుంచే ఎలా ఎదగాలి? అన్న తీవ్రమైన ఆలోచనలతో మధ్యలో ఆగిపోయిన చదువును తిరిగి ప్రారంభించి జైలులోనుంచే పరీక్ష హాలుకు వెళ్లాడు. తనలోని పట్టుదల, కృషి, మంచితనం చూసి జైలు అధికారులే ముక్కుమీద వేలేసుకున్నారు.


తనుచేసిన తప్పు క్షణికావేశంలో జరిగిందిగా గుర్తించి ఎదిగీ ఎదగని వయసులో చేసిన అపరాధంగా క్షమించి తనకు శిక్ష తగ్గించారు. ఆ తరువాత తన చదువు, ఐఎఎస్ పరీక్షలు, మంచి ర్యాంకు, కలెక్టర్‌గా ఉద్యోగం... ఇవన్నీ గౌరి గురించిగానీ ఆ ఊరి గురించిగానీ ఆలోచించేటంత తీరిక కూడా లేకుండా చేసాయి. తనేమిటో తన శక్తి సామర్థ్యాలు ఏమిటో ముందు తను గుర్తించి ఈ లోకం గుర్తించేలా ఎదిగిన తరువాత తనను తాను సంస్కరించుకున్న తరువాత గౌరి గురించి ఆలోచనలు ప్రయాణించేలా చేసాయి.

గౌరి తనను క్షమిస్తుందో లేదో, ఆమె జీవితాన్ని సంస్కరించే అవకాశం తనకు వస్తుందో రాదో...తద్వారా తన జీవితమూ సంస్కరింపబడి బతుకంతా పశ్చాత్తాపంతో గడపాల్సిన దుస్థితి నుంచి తనను తాను రక్షించుకోగలడో లేదో అనుకుంటూ ఊరి బయటవున్న ఆ ఇంటిని వెతుక్కుంటూ వెళ్లాడు సూర్యం.



# అన్నీ మంచిరోజులే!

తెలుగులోనే కాకుండా తమిళనాట కూడా అనుష్క తనదైన గుర్తింపు తెచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'అరుంధతి' ఘనవిజయం సాధించడంతో అటు తమిళ సినీ పరిశ్రమ దృష్టి కూడా ఆమె మీద పడిందిప్పుడు. తమిళంలో క్రేజీ హీరో విజయ్‌తో ప్రస్తుతం ఆమె చేస్తున్న చిత్రం తప్పకుండా హిట్టయ్యే అవకాశాలే ఎక్కువ అంటున్నారు సినీజనాలు.




***

పర్ణశాలను తలపించే ఓ పూరిపాక. దానిముందు పూలమొక్కలు, కూరగాయల మొక్కలు... పెరట్లో ఓ ప్రక్కన కట్టుకొయ్యకు కట్టేసి వున్న ఓ ఆవు... ఓ ఆశ్రమంలా ఉంది ఆ ఇల్లు.

పూల మొక్కలకు నీళ్లు పోయడానికి నీళ్ల బకెట్ చేతిలో పట్టుకుని బయటకు వచ్చిన గౌరిని గుర్తించాడు సూర్యం. సన్నగా ఉంది, లోపలకు పోయిన కళ్లు, పల్చబడిన బుగ్గలు, పాలిపోయినట్లున్న ముఖం... ఆమె దీనావస్థను చెప్పక చెబుతున్నాయి.

దీనికంతటికీ కారణం నేనే. ఆమెను కోలుకోలేని దెబ్బ కొట్టాను అనుకుని 'గౌరీ' అని పిలువబోతుండగా 'అమ్మా' అంటూ ఓ ఐదేళ్ల కుర్రాడు లోపలినుంచి వచ్చి ఆమె కాళ్లను చుట్టేసాడు.

దానితో ఒక్క అడుగు వెనక్కు వేసాడు సూర్యం.

'గౌరికి పెళ్లయినట్లుంది. ఇప్పుడు అనుకోని నా రాక ఆమె కుదుటపడ్డ జీవితంలో తుఫాను సృష్టించదుకదా' అని అనుకుంటూ ఉండగా చటుక్కున గౌరి ఇటు తిరగడం, తన ముఖం మీద ఆమె చూపు పడడం ఒకేసారి జరిగిపోయాయి.

అప్పుడే సూర్యం కూడా ఆమెను పరిశీలనగా చూసాడు.

ఆమె బెదురుచూపులతో "మీరు...మీరు... సూర్యం మాస్టారు..." అంది.

"అవును నేనే ఆ దుర్మార్గుడిని. చేసిన తప్పుకు అనుభవించిన శిక్ష నాలో పశ్చాత్తాపాన్ని కలిగించింది. నన్ను క్షమించు గౌరీ" అని అంటుండగా ఇంటి లోపలి నుంచి రామచంద్రరావుగారు బయటకు వచ్చారు. ఆయన చేయి, కాలు చచ్చుబడిపోయి ఉన్నాయి. వంకరపోయిన నోటి నుంచి మాట మాటలు ముద్దగా వస్తున్నాయి.

"ఎవరు... నువ్వా? ఎంతగా మా కుటుంబం నాశనం అయిందో చూద్దామని వచ్చావా? బుద్ధిమంతుడవని నీ దగ్గరికి మా అమ్మాయిని పాఠాలు చెప్పమని పంపించినందుకు ఎంత పని చేసావురా త్రాష్టుడా? దాన్ని తల్లిని చేసి సమాజంలో తలెత్తుకోకుండా చేసావు..."

ఆయన తిట్లు, ఆయన కోపావేశాలు... ఆ తరువాత ఇంకేమీ వినిపించ లేదు సూర్యానికి.

'దాన్ని తల్లిని చేసి' అన్న మాటలే చెవుల్లో మారుమ్రోగుతూ ముద్దు

లొలుకుతున్న ఆ కుర్రాడిమీద దృష్టి పడేలా చేసాయి.

'అంటే...అంటే వీడు నా కొడుకా? గౌరిమీద తను చేసిన అత్యాచార ఫలితాన్ని ఇన్నేళ్లుగా అనుభవిస్తూ ఈ సమాజంలో తల దించుకుని బతుకుతోందా గౌరి? ఎంతటి నిర్ధయుడు తను?

ఓ అమ్మాయి జీవితాన్ని, చిదిమేసి ఆ తరువాత ఆమె ఖర్మకు ఆమెను వదిలేసి వెళ్లిపోయాడా? ఆమెకు చేసిన అన్యాయం ముందు ఇన్నాళ్లు తను అనుభవించిన శిక్ష ఏపాటిది?

ఆనాడే తనను ఉరి తీసి వుంటే అది తగిన శిక్ష అయి ఉండేదేమో! మెదడులో జ్ఞానం, చేతుల్లో కష్టించే తత్వం ఎన్ని ఉంటే ఏం లాభం? గుండెల్లో ఆర్ద్రత, వ్యక్తిత్వంలో సంస్కారం లేకపోయిన తరువాత! ఇంతమందిని బాధపెట్టి తను సాధించిందేమిటి?... ఇలా అనుకుంటూ రామచంద్రయ్యగారి చేతులు పట్టుకుంటూ-

"నన్ను క్షమించండి... తెలిసీ తెలియని వయసులో క్షణికావేశంలో మీ అమ్మాయికి నేను తీరని అన్యాయం చేసాను. జైలు గోడల మధ్య గడుపుతున్నప్పుడు నాకు జ్ఞానోదయం అయింది. ఇక్కడికి వచ్చి నా మూలంగా శిథిలమైన గౌరి జీవితాన్ని చితికిన మీ బతుకులను చూస్తుంటే నా గుండె పశ్చాత్తాపంతో రగిలిపోతోంది. ఇప్పుడు నేను పూర్తిగా మారిపోయాను. ఆ విషయాన్ని ప్రూవ్ చేసుకున్నాకే జైలు నుంచి నన్ను విడుదల చేసారు. మీ పాదాలు పట్టుకుని క్షమించమని వేడుకుంటున్నాను. నా భార్యను, నా కొడుకును నావెంట తీసుకువెళ్లడానికి అనుమతి ఇచ్చి నా జీవితాన్ని, గౌరి జీవితాన్ని సంస్కరించే అవకాశం ఇప్పించండి. మీకు జీవితాంతం ఋణపడి ఉంటాను'' అంటూ ఆయన పాదాలమీద పడి క్షమాపణ వేడుకున్నాడు మనస్ఫూర్తిగా వేణు.

ఊహించని ఈ పరిణామానికి ఆశ్చర్యపోయారు రామచంద్రయ్యగారు, గౌరి.

అమ్మ కొంగు పట్టుకుని నిల్చున్న చిన్నారి అక్కడ ఏం జరుగుతోందో, కొత్తగా వచ్చిన ఆ మనిషి ఎవరో అర్థం కాక అయోమయంగా చూస్తున్నాడు.

అలనాడు దుష్యంతుని నిండు సభలో ఆకాశవాణి 'ఈమెనే నీ భార్య, ఈ పిల్లవాడే నీ పుత్రుడు' అని అందరూ వినేలా చెప్పినప్పుడు శకుంతల ఎంత ఆనందించిందో అంతకన్నా రెట్టింపు ఆనందోద్వేగాలకు గురయింది గౌరి మనసు.

రామచంద్రయ్యగారి మనసులో తుఫాను వచ్చి తగ్గినప్పటి ప్రశాంతత ఉన్నట్టుండి చోటు చేసుకుంది.

కూతుర్ని, మనవడ్ని దగ్గరకు పిలిచి గౌరి చేతిని సూర్యం చేతిలో పెడుతూ "నీ రాకతో ఇన్నాళ్ల మా జీవితాల్లోని సంక్షోభం చేతితో తీసేసినట్లు తొలగిపోయింది. చేసిన తప్పును తెలుసుకుని పశ్చాత్తాపంతో క్షమించమని అడగడానికి వచ్చావు. శిథిలమైన జీవితాలను సంస్కరించే అవకాశం ఇవ్వమని అర్థించావు. అంతే చాలు. ఆనందం అంటే ఏమిటో మర్చిపోయిన మాకు నీమాటలు ఆనందాన్ని కలిగించాయి. వెళ్లు సూర్యం... నీ భార్యాబిడ్డను తీసుకుని వెళ్లు. జీవితంలో ఇప్పటికే చాలా నష్టపోయారు. దాన్ని పూరించడం సాధ్యం కాకపోయినా ముందున్న జీవితాన్ని అయినా సార్థకం చేసుకుని సుఖ సంతోషాలతో జీవించండి. అమ్మా! నీ జీవితానికి ఇక మంచిరోజులు వచ్చాయి. ఇన్నాళ్ల దుఃఖాన్ని అవమానాలను మర్చిపోయి నీ భర్తతో నువ్వు సుఖంగా కాపురం చేసుకో. ఇలాంటి సందర్భంలో నీ మనసు ఎలాంటి ఆలోచనలు చేస్తుందో నేను ఊహించగలను. అయినా పెద్ద మనసుతో అతగాడ్ని క్షమించమ్మా. క్షమను మించిన ఉదారగుణం మరొకటి లేదు'' అన్నాడు.

ఆయన మాటలు సూర్యంలో మరింత జ్ఞానోదయాన్ని కలిగించాయి. రామచంద్రయ్యగారు, ఆయన కూతురు గౌరి కూడా ఎంతటి ఆత్మాభిమానం కలవారో, వాళ్ల వ్యక్తిత్వం ఎంత ఉన్నతమయినదో మొదటిసారి అతని కళ్లకు కట్టినట్లు అయింది.

"వెళ్లమ్మా వెళ్లు..'' అంటున్న రామచంద్రయ్యగారి మాటలకు పొడిగింపుగా-

"మీరు కూడా మాతోపాటుగా ప్రయాణం అవ్వండి మామయ్యగారు. మిమ్మల్ని ఇక్కడ వంటరిగా వదిలిపెట్టి వెళ్లి మరో తప్పు చేయలేను. మీకు సేవ చేసే అవకాశాన్ని నాకు ఇవ్వండి'' అన్నాడు సూర్యం.

గౌరి కళ్లు ఆనందంతో మెరిసాయి అతనన్న మాటలకు. తనే చకచకా లోపలకు వెళ్లి తండ్రి బట్టలు కూడా సర్దేసింది. ముగ్గురూ సూర్యం వెంట కారులో ప్రయాణమయ్యారు.

★

## అందమైన అంటురోగం

నలుగురు నవ్వేవాళ్ళ మధ్యనుంటే ఆటోమేటిక్‌గా మనమూ ఆనందంగా ఉంటామంటున్నారు అమెరికన్ పరిశోధకులు. 4700 మంది మీద రీసెర్చి తర్వాత సంతోషకరమైన క్షణాల్ని చాలామంది పంచుకుంటారు కానీ, బాధాకరమైనవి తక్కువ ప్రభావితం చేస్తాయని తేలిందిట. ఆనందం పక్కవారిని 15% మేర ప్రభావితం చేస్తే, బాధ 7%తో సరిపెట్టుకుంటుందిట!

## జైలుకి తిరగొచ్చిన దొంగ

బల్గేరియాలో 37 ఏళ్ళ దొంగ వాసిల్ ఇవనేవ్ 9 ఏళ్ళ జైలుశిక్ష అనుభవించాక ఈస్టర్ పండగకని పెరోల్‌మీద ఇంటికి వెళ్ళి తిరిగి రాలేదుట. పోలీసులు అతని గురించి గట్టి ప్రయత్నాలు చేయకుండానే 9 నెలల తర్వాత తన జైలు ఫ్రెండ్సుని వదిలి ఉండలేక తిరిగి వచ్చేసాడట!

## ఇంగ్లాండులో నల్లరంగు మక్కువ!

ఇంగ్లాండులో 41శాతం స్త్రీలు నల్లబట్టలనే ఇష్టపడతారట! ఆ మధ్య 2500 మహిళలను ఇంటర్వ్యూ చేస్తే తెల్సిన సంగతి ఇది.

-విమలారామం

